# పత్రిక ప్రకటన

తేది: 20/08/2021 నాడు "ఉదయం సర్పంచ్ రాత్రి సెక్యూరిటీ గార్డు" అను శీర్షిక తో సర్కారు నుండి బిల్లులు రాక పోలం అమ్ముకున్నట్లుగా ఆరేపల్లిలో దళిత సర్పంచ్ బతుకు పోరాటం కొనసాగిస్తున్నట్లుగా ప్రచురితవుయిన వార్తపై విచారణ నిర్వహించనైనది.

శ్రీ ఇరుసు మల్లేష్, సర్పంచ్, గ్రామపంచాయతీ, ఆరేపల్లి, మండలము డిచ్‌పల్లి గారిని విచారించగా, గ్రామపంచాయతీ అవసర నిమిత్తము రూ. 2 లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలిపినారు.

గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారంగా 2020-21 ఆర్థిక సంవత్సరమునకు గ్రాంటుల ద్వారా రూపాయలు 7,93,631=00 నిధులు సర్దుబాటు గాక, అభివృద్ధి పనులకు రూపాయలు 6,77,734=00 ఖర్చు చేయబడినవి. ఇంకను రూపాయలు 1,15,897=00 నిల్వ కలవు. అదేవిధముగా, 2021-22 ఆర్థిక సంవత్సరమునకు (జూలై మాసము వరకు) వివిధ గ్రాంటుల ద్వారా రూపాయలు 4,43,920=00 సర్దుబాటు కాగా అభివృద్ధి పనులకు రూపాయలు 3,31,778=00 ఖర్చు చేయబడగా, ఇంకను నిల్వ రూపాయలు 1,12,142=00 కలవు.

రికార్డుల ప్రకారముగా ప్రతి మాసము రూపాయలు 37,748=00 జమ కాబడుచున్నవి. సర్పంచ్ గారు మిషన్ భగీరధ ట్యాంకునకు " అపాక్స్" పేయింటింగునకు రూపాయలు 20,000=00 ఖర్చు చేసినారని, అదేవిధముగా దోమల నివారణ ఫిచ్‌కార్ చేయుటకు రూపాయలు 8,000=00 చేసినారని, కాని దీనికి యం.బి. రికార్డు చేయించనందున చెల్లింపులు కాబడలేదని కనుగొనబడినది.

సర్పంచ్ గారి వ్యక్తిగతంగా కుటుంబ పరిస్థితుల దృష్ట్యా, గత మాసములో సర్పంచ్ గారి తల్లి మరియు భార్యకు శస్త్ర చికిత్స కొరకు ఆసుపత్రిలో బిల్లులు రూపాయలు 1,50,000=00 చెల్లించినారని, మరియు సర్పంచ్ గారి సోదరి మరణించడము వలన తీవ్ర మస్తాపము చెంది ఆర్థిక ఇబ్బందుల వలన కుటుంబ పోషణ కొరకు సర్పంచ్ గారు " సెక్యూరిటీ గార్డుగా" విధులు నిర్వహిస్తున్నట్లు తెలియుచున్నది. సర్పంచ్ గారు వారి వ్యక్తిగత విషయాలను ప్రభుత్వానికి చెందినవిగా భావించరాదు.

అదే విధముగా, పల్లె ప్రగతి కార్యక్రమములో భాగంగా గతంలో గ్రామపంచాయతీకి రూపాయలు 2,45,000=00 ట్రాక్టర్ మరియు ట్రాలీ కొనుగోలు నిమిత్తము జిల్లా కలెక్టర్ గారు నిధుల సహాయం చేసియున్నారు. సర్పంచ్ గారు వారి వ్యక్తిగత నిధుల నుండి ఇంకను ఖర్చులు చేయించినట్లయితే, దానికి సంబంధించిన తగు బిల్లులు సమర్పించిన యెడల, పరిశీలించి తదుపరి చర్యలు తీసుకొనుటకు జిల్లా కలెక్టర్ గారు సుముఖముగా వున్నారని తెలియచేయనైనది.

సంతకం
జిల్లా పంచాయతి అధికారి
నిజామాబాదు

టు

జిల్లా పౌర సంబంధాల సమాచార అధికారి , నిజామాబాద్ గారు ఇట్టి వార్తను అన్ని వార్త దినపత్రికల యందు ప్రచురించుటకు కోరనైనది.